

# హైదరాబాద్ వార్త

# న్యూ ఇయర్ జోష్

ఏరులై పారిన మద్యం.. న్యూఇయర్ ఈవెంట్లు, పబ్బులు, ఫాంహౌస్‌ల్లో ప్రత్యేక కార్యక్రమాలు ఉండటంతోపాటు బార్లు, వైన్స్, షాపులకు అర్థరాత్రి వరకు పర్మిషన్ ఇవ్వడంతోనే గ్రేటర్‌లో మద్యం అమ్మకాలు జోరుగాసాగాయి. గత ఏడాదికంటే ఎక్కువశాతమే అమ్మకాలు జరిగాయని ఎక్సైజ్ అధికారులు తెలుపుతున్నారు. నగరంలో 179 మద్యం దుకాణాలు 246 బార్లు 80కిపైగా పబ్‌లు ఉన్నాయి. గత నాలుగు రోజులుగా గ్రేటర్ పరిధిలోని మద్యం దుకాణాలు,బార్‌లలో అమ్మకాలు రెట్టింపయ్యాయని. సాధారణ రోజుల్లో మద్యం అమ్మకాలు తక్కువగా ఉన్నా గురు, శుక్ర, శని వారాల్లో ఎక్కువగా జరిగాయని వ్యాపారులు తెలుపుతున్నారు. న్యూఇయర్ సందర్భంగా అదనపు సమయం ఇచ్చిన నేపథ్యంలో అమ్మకాలు జోరుగా సాగాయి. గ్రేటర్ పరిధిలోని దుకాణదారులకు గంట వెసులు బాటు బాగ కలిసొచ్చింది. ఈఅదనపు గంటలోనే అత్యధిక అమ్మకాలు సాగినట్లు పలువురు వ్యాపారులు అంటున్నారు.అర్థరాత్రి వరకు చాలామంది మందుబాబులు బార్లు, రెస్టారెంట్లలో బారులుతీరారు. పాత సంవత్సర చివరి రోజైన శనివారం మధ్యాహ్నం నుండే చాలామంది మందుబాబులు బార్లు, వైన్స్‌ల్లో కనిపించారు. మద్యం తాగే దుకాణాల దగ్గర అన్ని వసతులతో కూడిన గదులు, రకరకాల ఫుడ్ఐటమ్ ఆఫర్లు ప్రకటించడంతో ఎక్కువమంది బార్లు రెస్టారెంట్లలోనే కనిపించారు. ఈసారి 120కోట్లకు పైగానే అమ్మకాలు జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

**ఆనందహేల.. మిన్నంటిన సంబరాలు**

**కొత్త యేడాదికి స్వాగతం పలికిన నగరవాసులు**

**పోలీసుల నిబంధనలు పట్టించుకోని జనం**

**కిటకిటలాడిన వైన్సులు, బార్లు, రెస్టారెంట్లు**



హైదరాబాద్,డిసెంబరు 31,ప్రభాతవార్త: ఉత్సాహం ఉప్పొంగింది.. ఉల్లాసం ఉరకలెత్తింది.. నూతన సంవత్సర వేడుకల్లో జోష్ జోరందుకుంది. 2023కి నగర జనం సాదర స్వాగతం పలికారు. శనివారం అర్థరాత్రి ఒంటిగంటవరకు వేడుకలతో నగరమంతా హోరెత్తిపోయింది. రాత్రి 12కావడంతోనే ఒక్కసారిగా యువతీయువకులు జాతీయ జెండాలతో రహదారులపైకి పరుగులు తీసారు. వినువీధుల్లో జాతీయ జెండాలు రెపరెపలాడుతుండగా కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఆనందోత్సాహాలతో కేరింతలు కొట్టారు. నగరమంతటా యువజనోత్సాహం వెల్లివిరిసింది. అందంగా అలంకరించిన రంగు రంగుల విద్యుద్దీపాలు,బాణా సంచా వెలుగులు జిలుగులు నగరానికి కొత్తకాంతులను అద్దాయి. మరోవైపు అర్థరాత్రి దాటిన తర్వాత కూడా రహదారులపై అనేక చోట్ల రద్దీనెలకొంది. ట్యాంక్‌బండ్,నెక్లెస్‌రోడ్,బంజారా హిల్స్, జూబ్లీహిల్స్ హైటెక్‌సిటీ, మాదాపూర్, తార్నాక, కూకట్‌పల్లి మియాపూర్, అమీర్‌పేట్,ప్రాంతాల్లో యువతీ యువకులు రోడ్లపైకివచ్చి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంగులు చల్లుకున్నారు. నగరంలోని అన్ని హోటళ్లు, పబ్బులు, క్లబ్బులు,బార్అండ్ రెస్టారెంట్‌లు సంగీత నృత్యోత్సవాలతో హోరెత్తాయి. డీజెలు సృష్టించిన సంగీత హోరులో నగరవాసులు తడిసి ముద్దయా ్యరు. నగరవాసులు కొందరు కుటుంబాలతో తరలివెళ్లి శివార్ల లోని రిసార్టుల్లో నూతన సంవత్సర వేడుకల్ని ఘనంగా నిర్వహించుకున్నారు. కొత్తసంవత్సర వేడుకల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టిబందోబస్తును ఏర్పాటు చేశారు.నగరంలోని అన్నిఫ్లై ఓవర్‌లను మూసివేసారు. విస్తృతంగా డ్రంకెన్‌డ్రైవ్‌లు నిర్వహించారు. ఎక్కడికక్కడ కట్టుదిట్టమైన బందోబస్తును నిర్వహించారు.

**కొనుగోలు దారులతో కిటకిటలాడిన బేకరీలు..** న్యూఇయర్ వేడుకల సందర్భంగా నగరంలోని బేకరీలన్నీ కిటకిటలాడాయి. బిర్యానీ సెంటర్లు.. బేకరీలముందు భారీగా క్యూలైన్లు దర్శనమిచ్చాయి. నగరవ్యాప్తంగా పలు బేకరీలు ముందు కౌంటర్లు ఏర్పాటు చేసి వేలసంఖ్యలో కేకు అమ ్మకాలు జరిపారు.విభిన్న రకాలుగా తయారుచేసిన కేక్‌లను కొనేందుకు యువత ఉత్సాహం చూపించారు. డిసెంబరు 31 నేపథ్యంలో బేకరీల నిర్వాహకులు వారంరోజుల ముందునుండే ప్రత్యేక ఏరా ్పట్లు చేశారు.

**బయటఫుడ్‌కే అధిక ప్రాధాన్యత..** భాగ్యనగర వాసులు బయటఫుడ్‌కే ఎక్కువ మక్కువ చూపారు. డిసెంబరు 31వేడుకల నేపథ్యంలో నగరంలోని హోటళ్లు రెస్టారెంట్లు ప్రత్యేక ఆఫర్లు ప్రకటించడంతో జనం వాటిబాట పట్టారు. సాయంత్రం నుండి అర్థరాత్రి వరకు పలుహోటళ్లు, రెస్టారెంట్లు కస్టమర్లతో కిటకిటలాడాయి. రోజూ ఇళ్లలోతినే రుచులకు భిన్నంగా నగరవాసులు జైకొట్టారు. పలుహోటళ్లు, బిర్యాణీ సెంటర్ల ముందు కౌంటర్లు ఏర్పాటు చేసి ఫ్యామిలీ, జంబోప్యాక్‌లుగా అమ్మారు. పలుహోటళ్ల ముందు ఫుడ్‌పార్సిల్ కోసం జనం క్యూకట్టారు.

## చిన్నారుల్లో వైరల్ ఇన్ఫెక్షన్లు

- స్కూళ్లలో పడిపోయిన హాజరు శాతం
- యేటా శీతాకాలంలో 10-15శాతం గైర్హాజరు
- ఈ యేడాది 30శాతానికి పడిపోయిన హాజరు
- పాఠశాలల్లో హెల్త్‌క్యాంపులు ఏర్పాటు చేయాలని డిమాండ్



హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త: చిన్నారుల్లో వైరల్ ఇన్ఫెక్షన్ల రిస్క్ పెరిగింది. ఫలితంగా నగరంలోని పలు పాఠశాలల్లో హాజరుశాతం చెప్పుకోతగ్గ స్థాయిలో లేదు. సాగానికి పైగా పడిపోయింది. ఆసుపత్రుల్లో చికిత్స కోసం వస్తున్న చిన్నారుల సంఖ్యలోనూ పెరుగుదల కనిపిస్తుంది. దీంతో పాఠశాలల్లో కరోనా పరీక్షలు నిర్వహించాలన్న డిమాండ్లు తల్లిదండ్రుల నుంచే కాదు టీచర్ల నుంచి కూడా వ్యక్తమవుతున్నాయి. గత రెండువారాల్లో పాఠశాలల్లో పిల్లల గైర్హాజరు శాతం 30శాతంగా ఉంటుంది. ఒక్కో స్కూల్‌లో సగటున 80 మంది వరకు చిన్నారులు జలుబు జ్వరంతో ఆసుపత్రుల్లో చేరుతున్నారు. గతేడాదితో పోలిసేనత కేసుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా పిల్లల్లో ఇన్ఫెక్షన్లు ఎక్కువరోజులుపాటు ఉంటున్నాయి. వారిలో రోగ నిరోధకశక్తి తక్కువగా ఉంటుంది. వారిని బటయకు తీసుకెళ్లడం, చలిలో తిప్పడం వంటివి చేయడం వల్ల సులభంగా అలెర్జీకి గురవుతున్నారు. ఏటా శీతాకాలంలో పిల్లల హాజరుశాతం తగ్గడం 10-15శాతంగానే ఉంటుందని,ఈ ఏడాది రెట్టింపు శాతంలో పిల్లలు గైర్హాజరు ఉన్నట్లు పాఠశాలలు చెబుతున్నాయి. ప్రతినెలా స్కూళ్లలో హెల్త్‌క్యాంపులు ఏర్పాటు చేయాలన్న డిమాండ్ తల్లిదండ్రుల నుంచి వినిపిస్తుంది. కరోనా వచ్చిన తర్వాత భౌతికంగా స్కూళ్లలో తరగతులను పూర్తి స్థాయిలో నిర్వహించడం ప్రస్తుత విద్యాసంవత్సరం నుంచే అన్న విషయం తెలిసిందే. కరోనా ఎండెమిక్‌గా మారి, స్వల్ప స్థాయిలో వ్యాప్తిలో ఉన్నది కూడా వాస్తవం. ఈక్రమంలో పిల్లల్లో వచ్చేఅనారోగ్యాలు అలెర్జీలతోనా,లేక కరోనానా, మరో వైరస్‌తోనా అన్నది తెలియడం లేదు. పరీక్షలతోనే ఇది తెలిసే అవకాశం ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది.

## ఛలో డిజిపి కార్యాలయం ముట్టడిని అడ్డుకున్న పోలీసులు




డిజిపి కార్యాలయం ముట్టడిలో పాల్గొన్న కూనంనేని సాంబశివరావు, అభ్యర్థులు, కార్యకర్తలు

సైఫాబాద్, డిసెంబరు 31 ప్రభాతవార్త: రన్నింగ్‌లో పాసైన ఎస్ఐ, కానిస్టేబుల్స్ అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షల్లో అవకాశాన్ని కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఎఐవైఎఫ్, ఎఐఎస్ఎఫ్‌కి చెందిన అనేక మంది విద్యార్థి, యువజనులు 'చలో డిజిపి కార్యాలయాన్ని ముట్టడి' చేపట్టారు. ఈ ముట్టడి కార్యక్రమం హిమాయత్‌నగర్‌లోని ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయం నుంచి ర్యాలీగా ప్రారంభంకాగానే పోలీసులు పెద్ద ఎత్తున వచ్చి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు, విద్యార్థులు, యువజనులు, ఎస్ఐ, కానిస్టేబుల్స్ అభ్యర్థుల మధ్య వాగ్వివాదం, తొక్కిసలాట జరిగింది. దీంతో ఉద్రికత్త పరిస్థితి ఏర్పడింది. ట్రాఫిక్‌కు అంతరాయం కూడా కలిగింది. ఎట్టకేలకు పోలీసులు వారిని అరెస్టు చేశారు. ఈ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మేంద్ర, ఉపాధ్యక్షుడు నేర్లకంటి శ్రీకాంత్, సత్యప్రసాద్, బాలకృష్ణ, ఎఐఎస్ఎఫ్ అధ్యక్షుడు మణికంఠ, లక్ష్మణ్, చైతన్యయాదవ్, రెహమాన్ ,తదితరులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ అభ్యర్థుల పట్ల దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నదని, ఎన్నో సంవత్సరాలుగా నోటిఫికేషన్‌ల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించాల్సిన బాధ్యతను మరిచి వారికి నష్టం చేసే పోకడలను అనుసరించడం అప్రజాస్వామికమన్నారు.

## వైకుంఠ ద్వార దర్శనానికి ముస్తాబవుతున్న శ్రీవారి ఆలయాలు

**రేపు వైకుంఠ ఏకాదశమికి అన్ని ఏర్పాట్లు పూర్తి**

**టిటిడి శ్రీవారి దర్శనం 2 గంటలకే ప్రారంభం**

**కోవిడ్ నిబంధనలను పాటిస్తూ భక్తులకు దర్శనం**

**చిక్కడపల్లి శ్రీవారి ఆలయానికి ఆధ్యాత్మిక శోభ**

**2న వైకుంఠ ద్వారదర్శనం**



వివేకానందనగర్ కాలనీలో వైకుంఠ ఏకాదశికి ముస్తాబయిన శ్రీభూనీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి

సైఫాబాద్, యూసుఫ్‌గూడ, చిక్కడపల్లి, డిసెంబరు 31 ప్రభాతవార్త: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని లిబర్టీ వద్దగల టిటిడి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని ఏర్పాట్లును పూర్తి చేస్తున్నామని టిటిడి ఎఇఒ జగన్‌మోహనాచార్యులు తెలిపారు. 2వ తేదీ తెల్లవారు ఝామున 2 గంటల నుంచి భక్తులకు శ్రీదేవి, భూదేవి, సమేత శ్రీవారి దర్శనం ఉత్తర ద్వారం నుంచి కల్పిస్తున్నామని చెప్పారు. భక్తులు ఏలాంటి అసౌకర్యాలకు గురికావాల్సిన అవరసం లేదని, 2వ తేదీ రాత్రి 11 గంటల వరకు దేవాలయం తెరిచి ఉంటుందని, 3వ తేదీన కూడా శ్రీవారి దర్శనం ఉత్తర ద్వారం నుంచి కల్పిస్తామన్నారు. ప్రత్యేకంగా క్యూలైన్‌లను ఏర్పాటు చేస్తు న్నామని, పోలీసులు బందోస్తు ఏర్పాటు చేస్తున్నామని ఆయన చెప్పారు. భక్తులకు తీర్ధ ప్రసాదాల వితరణ కొనసాగుతుందన్నారు. ఈ అవకాశాన్ని భక్తు లు సద్వినియోగం చేసుకుని శ్రీవారికృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు.

**చిక్కడపల్లి..** హిందువుల ముఖ్యమైన పండుగలలో వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) ముఖ్యమైన పండుగ. ఈ పర్వదినోత్సవాన్ని ఎంతో పవిత్రమైన దినంగా భావిస్తారు. కాలపరిగణంలో తెలుగువారిది చాంద్రమానం. వైకుంఠ సౌరమాన ప్రకారం జరిపే పండుగ. కర్కాటక సంక్రమణం(దక్షిణాయణ) మకర సంక్రమణం (ఉత్తరాయణం) తదితర పర్వదినాల వలె ఇది కూడా సౌరమానాన్ని అనుసరించి జరిపే పం డుగలలో ఒకటి. ధనురాశిలోకి రవి ప్రవేశించిన తర్వాత వచ్చే శుద్ద ఏకాదశి వైకుంఠ ఏకాదశి. ఇది మార్గశిర మాసంలో కాని పుష్యమాసంలో కాని వస్తుంది. వైకుంఠ ఏకాదశి రోజున శ్రీమన్నారాయణుని ఉత్తర ద్వారం నుంచి కూడా సేవించుకుంటారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమానమైన ఫలితం ఇస్తుందని పెద్దల వచనము. ఈ రోజు శ్రీమన్నారాయణుని దర్శించిన వారికి పునర్జన్మలేదని శాస్త్ర ప్రమాణము. అటువంటి రోజున గోదాదేవి రచించి ఆలపించిన 'తిరుప్పావై'లోని ముప్పది పాశురాలు కూడా చాలా విశిష్టమైనవి. అందులో 27వ పాశురం 'కూడారై' పాశురం చాలా విశిష్టతను పొందినదని పెద్ద వచనము. ఈ కూడారై నాడు గోదాదేవి తాను చేసే వ్రతాంగముగా ఈనాడు '108' గంగాళాల పాయసాన్నాన్ని భగవానునికి నివేదన చేసింది. నాటి నుంచి 27వ పాశురమైన 'కూడారై' రోజున శ్రీ వైష్ణవాల యాలలో పాయసాన్నాన్ని ఉత్సవాంగముగా నివేదన చేస్తారు. ఈ రోజు శ్రీమన్నారాయణుని ఉత్తర ద్వారంలో సేవిస్తేనే పునర్జన్మ ఉండదని శాస్త్ర ప్రవచనము. అంతే కాకుండా ఈ ఉత్సవంలో పాల్గొన్న వారికి ఆయురారోగ్యం, ఐశ్వర్యములతో పాటు, పెళ్లికాని వారికి (కుజ దోషం, కాలసర్ప దోషం, నాగదోషం) ఈతి బాధలలో ఉన్నవారికి ఈ ధనుర్మాస వ్రతాన్ని ఆచరిస్తే సత్ఫలితాలు, మనోభీష్టి సిద్ధి తప్పక కలుగుతుందని వేదపండితులు పేర్కొంటున్నారు.

**వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు శ్రీవారి ఆలయం సిద్ధం**

ధనుర్మాసోత్సవాల్లో భాగంగా 2023 జనవరి 2న ముక్కోటి ఏకాదశి మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం వ్యవస్థాపక వంశీయుడు జి.శ్రీనాథ్‌గౌడ్, సహాయ కమిష నర్ రామాంజనేయులు వివరించారు. 2న ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం 5 గంటల నుంచి భక్తుల కు వైకుంఠ ద్వారదర్శనం ఉంటుందన్నారు.

**యూసుఫ్‌గూడ..** ధనుర్మాసం పుస్కరించుకుని వైకుంఠ ఏకాదశి (ముక్కోటి)ని పురస్కరించుకుని జనవరి 2వతేది సోమవారం ఉత్తర ద్వార దర్శనం ఉంటుందని స్వామివారిని ప్రతి ఒక్కరు దర్శించుకునేందుకు విశేష పూజ కార్యక్రమాలు ఉంటాయని ఆలయ ఫౌండర్, చైర్మన్ పులిగోళ్ళ శ్రీనువాస్ యాదవ్ తెలిపారు. అదేరోజు సాయంత్రం 6గంటలకు శత సహస్ర తులసీ అర్చన అనంతరం వివేకానంద నగర్ కాలనీలోని పురవీధుల్లో అంగరంగ వైభవంగా స్వామి వారి ఊరేగింపు నిర్వహిస్తున్న సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆశీస్సులు పొందాలని అన్నారు. అదేవిధంగా ధనుర్మాసం పురస్కరించుకుని 11వతేదిన తుడారైవెలం సందర్భంగా 108గంగాలంలో స్వామివారికి అన్నప్రసాదం, నివేదన, చేయడం జరుగుతుందని 14వ తేదిన గోదా రంగనాథ స్వామికళ్యాణం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

## హిందూ దేవతలను హేళన చేసి మాట్లాడితే ఊరుకునేది లేదు

**బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్**



అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న బండి సంజయ్, రాజ్‌గోపాల్‌రెడ్డి

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 31, ప్రభాతవార్త హిందూ దేవుళ్ళను, హిందూ ధర్మాన్ని అవహేళన చేసి మాట్లాడితే సహించేది లేదని ఇందుకు హిందూ సమాజం ఊరుకోదని తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ హెచ్చిరించారు. శనివారం కూకట్‌పల్లి అయ్యప్ప స్వామి ఆలయంలో బిజెపి నేత వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి 31వ వార్షికోత్సవం, మహాపడిపూజ కార్యక్రమంలో తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌తో పాటుగా మధ్యప్రదేశ్ బిజెపి ఇన్‌చార్జ్ మురళీధర్‌రావు, మునుగోడు మాజీ శాసనసభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ సర్వేజనా సుఖినోభవంతు అని కోరుకునేది హిందూ ధర్మం అన్నారు. హిందూ ధర్మం పాటించే వారిలో నిస్వార్థం ఉంటుందని అందరూ బాగుండాలని కోరుకుంటారని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో హిందూ ధర్మాన్ని హేళన చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. హిందూ ధర్మాన్ని, దేవతలను కించపరిచేందుకు తెలంగాణ రాష్ట్ర అడ్డాగా మారిందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి బిజెపి ఇన్‌చార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఉన్నత స్థానంలో ఉండే అధికారులు బంధుప్రీతికి తావివ్వకుండా ప్రజలకు సేవ చేయాలి

**బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్**

చిక్కడపల్లి, డిసెంబరు 31 ప్రభాతవార్త: ఉన్నత స్థానంలో ఉండే అధికారులు బంధుప్రీతికి తావివ్వకుండా ప్రజలకు సేవ చేయాలని, అప్పుడే గొప్ప సమాజాన్ని నిర్మించవచ్చని బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, విశ్రాంత ఐపీఎస్ అధికారి ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ అన్నారు. విలువలతో కూడిన పరిపాలన పారదర్శకంగా పాలనను కొనసాగించి సమసమాజ నిర్మాణాన్ని సాధించుకోవాలని అన్నారు. శనివారం అశోక్‌నగర్‌లోని ట్వెంటిఫస్ట్ సెంచరీ అకాడమిలో 'ధర్మ రక్షణ-సుపరిపాలన' అంశంపై విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. నిర్వాహక సంస్థ అధినేత కృష్ణప్రదీప్ అధ్యక్షతన జరిగిన సభలో ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ ప్రసంగించారు. సమాజసేవలో, పునర్‌నిర్మాణంలో ముందుండాలని, దేశం నాకేమి ఇచ్చిందని కాకుండా దేశానికి మనము ఏమి ఇచ్చాను అని ప్రతి పౌరుడు ఆలోచించాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పెద్దఎత్తున ఉద్యోగ నోటిఫికేషన్‌లు జారీ చేసిందని, వాటిని యువత సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడాలని అన్నారు.

## వేగం అదుపు తప్పి ముళ్ల పొదల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసి బస్సు

**8మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలు**



అప్పా - లంగర్‌హౌస్ రేడియల్ రోడ్డుపై వేగం అదుపు తప్పి ముళ్ల పొదల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసి బస్సు

నార్సింగి, డిసెంబర్ 31 ప్రభాతవార్త : వేగం అదుపు తప్పిన ఓ ఆర్టీసి బస్సు రోడ్డు పక్కనే ఉన్న ముళ్ల పొదల్లోకి దూసుకెల్లింది. డ్రైవర్ అప్రమత్తత వలన పెద్ద ప్రమాదం తప్పింది. 8మంది స్వల్పంగా గాయాపడ్డారు. ఈ సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. బస్సులోని ప్రయాణీకులు, బస్సు డ్రైవర్ తెలిపిన వివరాల ప్రకారం... మెహిదీపట్నం డిపోకు చెందిన ఆర్టీసి బస్సు(టిఎస్07యుహెచ్1719) శనివారం మధ్యాహ్నం చిన్న మంగళవారం నుంచి మెహిదీపట్నంకు వెళ్తుండగా అప్పా - లంగర్‌హౌస్ రేడియల్ రోడ్డుపై ఉన్న హైదర్షాకోట్ వద్దకు రాగానే ఓ కారు అతి వేగంగా బస్సు ముందుకు దూసుకువచ్చింది. ప్రమాదాన్ని పసిగట్టిన బస్సు డ్రైవర్ సడన్‌గా బ్రేక్ వేయడంతో వేగం అదుపు తప్పి పక్కనే ఉన్న ముళ్ల పొదల్లోకి వెళ్లి కరెంటు స్థంభాన్ని ఢీకొట్టి బస్సు ఆగిపోయింది. బస్సు ప్రమాదంను గమనించిన ఇతర వాహనదారులు వెంటనే స్పందించి బస్సు అద్దాలను పగులగొట్టి ప్రయాణీకులకు బయటకు లాగారు. బస్సులోని ప్రయాణీకులు పెద్ద ఎత్తున కేకలు వేశారు. ఈ సమయంలో బస్సులో మొత్తం 45.మంది ప్రయాణీకులు ఉండగా అందులో డ్రైవర్‌తో కలిపి 9.మందికి స్వల్ప గాయాలు అయ్యాయి. డ్రైవర్ అప్రమత్తత వల్లనే పెను ప్రమాదం నుంచి బయట పడ్డామని ప్రయాణీకులు పేర్కొన్నారు. ఇదే బస్సులో ఉన్న సంజనా రెడ్డి బస్సు డ్రైవర్ అజాగ్రత్త డ్రైవింగ్ వల్లనే నాకు గాయాలయ్యాయని, అతడిపై చర్యలు తీసుకోవాలని నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పరిశోధనలకు ఉపయోగపడే గ్రంథం 'తెలంగాణ చరిత్ర తొవ్వల్లో'

**చరిత్రకారులు ప్రొఫెసర్ యశ్వంత్ రామ్మూర్తి**




తెలంగాణ చరిత్ర తొవ్వల్లో పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

ధర్నాచౌక్, డిసెంబర్ 31, ప్రభాతవార్త: హైదరాబాద్ నగరంపై పరిశోధనలు చేసేవారికి ఎంతో ఉపయోగపడే గ్రంథం తెలంగాణ చరిత్ర తొవ్వల్లో అని ప్రముఖ చరిత్రకారులు ప్రొఫెసర్ యశ్వంత్ రామ్మూర్తి కొనియాడారు. శనివారం హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లోని అలిశెట్టి ప్రభాకర్ వేదికపై ప్రొఫెసర్ శ్రీరామోజు హరగోపాల్ రచించిన తెలంగాణ చరిత్ర తొవ్వల్లో పుస్తకాన్ని దెక్కన్ హెరిటేజ్ అకాడమీ నిర్వహణలో ప్రముఖ పర్యావరణవేత్త వేదకుమార్ ఆధ్వర్యంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యశ్వంత్ రామ్మూర్తి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు భిన్నత్వంలో ఏకత్వం తరహాలో ఉంటాయని, అందులో హైదరాబాద్ నగరంకు ఉన్న ప్రాముఖ్యత ఎంతో విశిష్టమైనదని తెలిపారు. తెలంగాన చరిత్రను, సంస్కృతులను పరిరక్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం కూడా ఎంతో కృషి చేస్తోందని అన్నారు. అనంతరం వేదకుమార్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్రను దెక్కన్ సంస్కృతులను ప్రజలకు, పాలకులకు తెలియచేయటానికి చేసిన ప్రయత్నమే తెలంగాణ చరిత్ర తొవ్వల్లో పుస్తకమని తెలిపారు. దక్కన్ ప్రాంతంలో ఉన్న చారిత్రాత్మక నేపధ్యాన్ని యునెస్కో గుర్తించటం గర్వకారణమని అన్నారు. ప్రొఫెసర్ సల్మా మాట్లాడుతూ దక్కన్ చరిత్రను తెలుసుకునేందుకు చారిత్రాత్మక పుస్తకాలే కాకుండా వస్తురూపేణ ఉన్న చారిత్రక ఆనవాళ్లను నిక్షిప్తం చేస్తూ పుస్తక రూపంలో రావటం ఆనందంగా ఉందని అన్నారు. ప్రొఫెసర్ అంజన్న మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర అంటే హైదరాబాద్ చరిత్రేనని అన్నారు. తెలంగాణ చరిత్ర తొవ్వల్లో పుస్తకంలో 21 ఆర్టికల్స్, 18 శాసనాలు ఉన్నాయని, ఇవి సాధారణ ప్రజలకు, విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో యాదో బాత్ అధ్యక్షులు ఆనంద్‌రాజ్, తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్, ప్రొఫెసర్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అర్చనలు, వాహన పూజలు ఉండవు : ఈఓ అంబూజ

కంటోన్మెంట్, డిసెంబర్ 31 ప్రభాతవార్త: సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో ప్రసిద్ధిగాంచిన శ్రీ తాడ్‌బందు వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకల సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని అర్చణలు, వాహన పూజలు ఉండవని ఆలయ ఈఓ అంబూజ తెలిపారు. ఈ నెల 3 నుంచి ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 4.30 నుంచి రాత్రి 8 గంటల వరకు యధావిధిగా అర్చణలు, వాహన పూజలు జరుగుతాయని ఆమె తెలిపారు.



సమస్యలు సవాళ్లను అధికమించి కోటీ కొత్త ఆశలతో కొత్త సంవత్సరానికి హార్ధిక స్వాగతం

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, దయానందగుప్తా

ఎల్.బి.నగర్, డిసెంబర్ 31 ప్రభాతవార్త : ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మీ పథకం వరమని అన్నారు. హయత్‌నగర్, సరూర్‌నగర్ మండలాలకు చెందిన దాదాపు 191మంది లబ్ధిదారులకు శనివారం కళ్యాణలక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఆడపిల్లల్ని కన్న తల్లిదండ్రుల ఆర్థిక కష్టాలను తీర్చడానికి సిఎం కేసీఆర్ కళ్యాణలక్ష్మీ పథకానికి శ్రీకారంచుట్టి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు. ఈ పథకం పేద ప్రజలకు ఆర్థికంగా ఆసరాను ఇస్తుందని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల పేదల కోసం ఈ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు ఎగ్గే మల్లేశం, దయానంద్‌గుప్తా, సరూర్‌నగర్ తహసిల్దార్ జయశ్రీ, హయత్‌నగర్ డిప్యూటీ తహశీల్దార్ శంషుద్దీన్ పాల్గొన్నారు.

### ఉత్తమ పిఎస్ ఇన్స్‌పెక్టర్, ఎస్ఐలకు సన్మానం



ఇన్స్‌పెక్టర్, ఎస్ఐలను సన్మానించిన కార్పొరేటర్ పవన్

సరూర్‌నగర్, డిసెంబర్ 31 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌కు ఉత్తమ పోలీస్‌స్టేషన్‌గా అవార్డు లభించిన సందర్భంగా శనివారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 10వ డివిజన్ కార్పొరేటర్ ముద్దా పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఇన్స్‌పెక్టర్ మద్ది మహేందర్‌రెడ్డి, ఎస్ఐలను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని వివిధ కాలనీల సంక్షేమ సంఘాల నాయకులతో కలిసి కార్పొరేటర్ ఇన్స్పెక్టర్‌ను పూలమాలలు, శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యుడు ఎంఎ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు కార్పొరేటర్ సంఘీభావం

ఎల్.బి.నగర్, డిసెంబర్ 31ప్రభాతవార్త : అయ్యప్పస్వాములకు నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణసురేందర్ యాదవ్ మద్దతుగా నిలిచి సంఘీభావం తెలిపారు. అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌పై చట్టపరమైన చర్యలు చేపట్టాలని నాగోల్‌లో అయ్యప్పస్వాముల నిరసన దీక్ష కార్యక్రమానికి కార్పొరేటర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హిందూ దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నరేష్‌పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, హిందూ సాంప్రదాయాలు, దైవ దూషణ సహించరాని నేరంగా పరిగణిస్తూ పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పద్మారెడ్డి, ధనంజయగుప్తా, బుశెట్టి చంద్రశేఖర్‌గుప్త, ప్రవీణ్‌గుప్తా, నరేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలి : బొల్లు కిషన్



బొల్లు కిషన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

మలక్‌పేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్ పేర్కొన్నారు. సెట్విన్ సంస్థ మాజీ ఛైర్మన్ మక్సూద్ అహ్మద్ అధ్యక్షతన మలక్‌పేట నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశాన్ని మలక్‌పేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో మలక్‌పేట నియోజకవర్గ బ్లాక్ కమిటీ, డివిజన్ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పార్టీని మరింత శక్తివంతం చేయడానికి శ్రమించాలన్నారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా కిషన్ రెండవసారి నియమితులైన సందర్భంగా మక్సూద్ అహ్మద్ ఆయనను సన్మానించి పుష్పగుచ్ఛాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ బాలకృష్ణయాదవ్, నాయకులు బాబు శ్రీనివాస్, లింగాల శ్రీనివాస్‌గౌడ్, కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయాలు భవిష్యత్తుకు దిశ : ప్రొఫెసర్ నిత్యానందరావు



సాంప్రదాయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

మలక్‌పేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త : సాంప్రదాయాలు పాతవి కావని అవి భవిష్యత్తుకు దిశను చూపిస్తాయని ఓయు తెలుగు రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ నిత్యానందరావు పేర్కొన్నారు. దిల్‌సుక్‌నగర్ అవంతి పిజి కళాశాలలో సాంప్రదాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథులుగా నిత్యానందరావు, యోగా గురువు బ్రహ్మకుమారి, కవిత తదితరులు విచ్చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొప్పగా ఎలా బతకాలని సాంప్రదాయం నేర్పిస్తుందన్నారు. సాంప్రదాయాలను సంరక్షించుకోకపోతే భవిష్యత్తులో మానవ సంబంధాలపై ప్రభావం పడుతుందన్నారు. విలువలతో కూడిన విద్య మన సాంప్రదాయమని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ అప్పారావు, డాక్టర్ రేణుక, నవీన్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొనసాగుతున్న ధనుర్మాస తిరుప్పావై ప్రవచనాలు



వెంకటనరసింహాచార్యులను అభినందిస్తున్న ఆలయ కమిటీ

సైదాబాద్, డిసెంబరు 31 ప్రభాతవార్త: ఐఎస్ సదన్ డివిజన్ లక్ష్మీనగర్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానము-అళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్ట్ సౌజన్యంతో ప్రవాచకులు నల్లాన్ చక్రవర్తుల వెంకట నరసింహాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధనుర్మాస తిరుప్పావై ప్రవచనాలు ఘనంగా కొనసాగుతున్నాయి. డిసెంబరు 16వ తేదీన ప్రారంభమైన ప్రవచనాలు ఈ నెల 14వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ఛైర్మన్ వై.ఎస్.ఆర్.మూర్తి మాట్లాడుతూ గోదాదేవిచే విరచితమైన ప్రవచనాలను ధనుర్మాసంలో ప్రతి రోజు గానము చేస్తే అత్యంత శుభకరమని, కోరిన కోరికలు తీరుతాయన్నారు. రోజుకో పాశురము చొప్పున చక్కగా విశదీకరిస్తున్న ప్రవాచకులు నల్లాన్ చక్రవర్తుల వెంకట నరసింహాచార్యులను శనివారం దేవాలయ కమిటీ సభ్యులు రామానుజరావు, సుబ్రమణ్యశర్మ, భానుప్రసాద్, శేషగిరిరావు, కామేశ్వరి తదితరులు అభినందించారు.

## ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి : ఇన్స్పెక్టర్ శ్రీనివాస్



ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛాలను అందజేస్తున్న లింగాల

మలక్‌పేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త : ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలనిమలక్‌పేట ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. మలక్‌పేట మైత్రి కమిటీ కన్వీనర్ లింగాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్‌కు పుష్పగుచ్ఛాలను అందజేసి సన్మానించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సాయినాథ్‌రెడ్డి, దుష్యంత్‌కుమార్, నాగిరెడ్డి, పాషా, హనుమంతు, ఎస్ఐలు సుభాష్, జయంత్, సురేష్, నవీన్, సిబ్బంది పాల్గొన్నారు.

### ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



పూజలలో పాల్గొన్న దండెం రాంరెడ్డి

హయత్‌నగర్, డిసెంబరు 31 ప్రభాతవార్త: అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కవాడిపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ కోదండ రామచంద్రస్వామి దేవాలయంలో కందాడి ఎల్లారెడ్డి గురుస్వామి, దివి లక్ష్మణాచార్యులు గురుస్వామి ఆధ్వర్యంలో మణికంఠ సన్నిధానంలో శనివారం అయ్యప్పస్వాములఇరుముడి, పేటతుల్లి కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి దండెం రాంరెడ్డి పాల్గొని అయ్యప్పకు పూజలు చేశారు. ఇరుముడి కార్యక్రమానికి వచ్చిన స్వాములు, భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్‌యాదవ్‌గురుస్వామి, భాస్కర్‌గౌడ్, గురుస్వామి, నాయకులు ఈసీశేఖర్‌గౌడ్, ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, వైఎస్ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, నాయకులు గుండ్ల వెంకట్‌రెడ్డి, జడ్పీటీసీ దాసు, ప్రభాకర్‌గౌడ్, కళ్లెం శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## నగేష్‌ను కఠినంగా శిక్షించాలి : చిలుక ఉపేందర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, డిసెంబర్ 31 ప్రభాతవార్త : హిందువుల మనోభావాలు దెబ్బతీసేవిధంగా వ్యవహరించిన బైరి నగేష్‌పై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి, ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత, డిమాండ్ చేశారు. బైరి నగేష్‌పై చర్య తీసుకోవాలని, పై పిడియాక్ట్ పెట్టాలని డిమాండ్ చేస్తూ శనివారం చైతన్యపురి పోలీసులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. హిందూ సమాజాన్ని కించపరిచేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌ను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ మతాన్ని, కులాన్ని ఉద్దేశించి ఎటువంటి అనుచిత వ్యాఖ్యలు చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బండి మధుసూదన్‌రావు, గట్ల రవీంద్ర (హైటెక్ రామ్), తలాటి రమేష్‌నేత, మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపధ్యక్షుడు నానవాల జ్ఞానేశ్వర్‌యాదవ్, పెద్దవూర సైదులు, పగడాల శ్రీశైలం, మామిడి రామకృష్ణ గౌడ్, అల్లెటి కిరణ్‌కుమార్, కళ్యాణ్, రాజునాయక్, సంతోష్, వంగాల శ్రీకాంత్‌రెడ్డి, ప్రేమ్‌నాయక్, విజయ్, అనుదీప్, శేఖర్, జహంగీర్, వరుణ్, భాస్కర్ నాయక్, రవి నాయక్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి కాపాడి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

హయత్‌నగర్, డిసెంబరు 31 ప్రభాతవార్త: అన్మగల్ హయత్ నగర్ సర్వేనెంబరు 191లోని 1.09 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను తొలగించి రోడ్డు నిర్మాణం చేస్తున్న కబ్జాకారులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ హయత్‌నగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం హయత్‌నగర్ తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యుడు రవీంద్రాచారి మాట్లాడుతూ... గతంలో సదరు భూమిలో బేస్‌మెంట్ నిర్మాణం చేస్తుండగా సీపీఐ నాయకులు తహశీల్దార్, ఆర్డీవో దృష్టికి తీసుకువెళ్లాగా వారు ప్రభుత్వ భూమిలో బోర్డును ఏర్పాటు చేసి ఫెన్సింగ్‌కూడా వేశారని వివరించారు. నాలుగైదు రోజులుగా కబ్జాకారులు ఫెన్సింగ్‌ను తొలగించి రోడ్డు నిర్మాణం చేస్తున్నారని తెలిపారు. సుమారు 30 కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని ఆక్రమణల నుంచి రక్షించి కబ్జాకారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ కార్యదర్శి సామిడి శేఖర్‌రెడ్డి, నాయకులు సక్రు, సోమన్న, శ్రీకాంత్, యాదయ్య, కృష్ణ, శ్రీను, యాకుబ్ పాల్గొన్నారు.

## పాత రామంతాపూర్‌లో సిసి రోడ్డు పనులు : ఎమ్మెల్యే బేతి



సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బేతి, శ్రీవాణి

రామంతాపూర్, డిసెంబరు 31 ప్రభాతవార్త : రామంతాపూర్ డివిజన్‌లోని అంబేద్కర్ సేవా సంఘం నుంచి శ్రీనగర్‌కాలనీ వరకు రూ.30లక్షలతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రామంతాపూర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులు వెంటనే చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడం ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. డివిజన్‌లో సిసి రోడ్డు, మంచినీరు, వీధిదీపాల ఏర్పాటుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావ్, బిఆర్ఎస్ నేతలు వెంకటేశ్వర్‌రెడ్డి, గడ్డం రవికుమార్, గరిక సుధాకర్, ఎం.డి.ముస్తాక్, శివ, జెసిబి రాజు, వినీష్‌రెడ్డి, ముత్యాల జంగయ్య, బైగల్ల జంగయ్య, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## కల్యాణపురిలో కొత్త రోడ్డు ఏర్పాటుకు చర్యలు : బన్నాల గీత

ఉప్పల్, డిసెంబరు 31 ప్రభాతవార్త : చిలుకానగర్ డివిజన్ పరిధిలోని కల్యాణపురి ప్రధాన రహదారిని తిరిగి నిర్మించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం కల్యాణపురి, రాఘవేంద్రనగర్‌కాలనీ, ఆదర్శనగర్, శ్రీగిరికాలనీ తదితర ప్రాంతాల్లో ఆమె పర్యటించి పలు సమస్యలు పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కళ్యాణపురి మీసేవా నుంచి హైకోర్టుకాలనీ వరకు దెబ్బతిన్న రోడ్డును సిఆర్ఎంపి నిధులు వెచ్చించి చేపడుతున్నామన్నారు. డివిజన్‌లో వీధిదీపాల కొరత ఉందని, సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆదర్శనగర్‌లో లోప్రెషర్ అరికట్టేందుకు అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్‌రెడ్డి, కార్యదర్శి కె.జగన్, రామానుజం, శ్రీనివాస్‌యాదవ్, పోటోబాలు, మహమూద్, బీరప్ప, శ్యామ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

### భాగ్యనగర్ సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఛైర్మన్ మర్రి నర్సింహారెడ్డి

సరూర్‌నగర్, డిసెంబర్ 30 ప్రభాతవార్త: బాలాపూర్ మండలం నాదర్‌గుల్‌లోని భాగ్యనగర్ రైతు సేవా సహకార సంఘంలో శనివారం సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్ మర్రి నర్సింహారెడ్డి పాలకవర్గం, అధికారులు, సిబ్బందితో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ బంగారు బాబు, డైరెక్టర్లు పెత్తుల్ల పుల్లారెడ్డి, తోట ప్రతాప్‌రెడ్డి, యెల్చల సుదర్శన్‌రెడ్డి, తిరుపతి గిరిరాజ్, సంఘం ముఖ్య కార్యనిర్వహణాధికారి అలీషా, మేనేజర్ పిండి నారాయణరెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ సువర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయనగర్ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక



సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులు

వనస్థలిపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త : బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సచివాలయనగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. కాలనీ నూతన అధ్యక్షుడిగా జి.కూర్మారావు, ఉపాధ్యక్షులుగా పి.సాంబశివరావు, ఆలేటి రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా బి.హనుమంతరావు, కోశాధికారిగా గోపాల్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి.హనుమంతరావు, ఇతరసభ్యులుగా జి.గోపాల్‌రెడ్డి, సి.హెచ్.సూర్యనారాయణ, పి.శ్రీధర్, జి.బాల్‌రెడ్డి, ఎస్.ఆంజనేయులు, టి.రవికుమార్, ఇ. నర్సింహ్మారెడ్డి, కె.జనార్ధన్‌రావు, కె.సీతారామశాస్త్రిలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు వి.బాబూరావు, ఎన్.వి.శివాజీలు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కమిటీ తెలిపింది. ఈ కమిటీ రెండు సంవత్సరాలు పని చేస్తుందని తెలిపారు.

## అంబేడ్కర్ సేవా సంఘం ప్రతినిధుల ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న అంబేడ్కర్ సేవా సంఘం నేతలు

రామంతాపూర్, డిసెంబరు 31 ప్రభాతవార్త : రామంతాపూర్ అంబేడ్కర్ సేవా సంఘం కొత్త కమిటి ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు పథకాలను దళిత యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఛైర్మన్ మేకల శివారెడ్డి, ముత్యాల నరసింహ, మురళీ, తవిడబోయిన గిరిబాబు, మంచాల యాదగిరి, శాగ రవి, సుర్వి మురళీ, మహేందర్, బుర్ర రాజేశ్వర్, ఏసూరి యాదగిరి, బొడ్డు బాలయ్య, బైగల్ల జంగయ్య తదితరులు పాల్గొన్నారు. అంబేడ్కర్ సేవా సంఘం అధ్యక్షుడు ముత్యాల జంగయ్య, ప్రధాన కార్యదర్శి జంగయ్య, కోశాధికారి బాబురావు, ఆనంద్, నరేష్ కుమార్ తదితరులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

## ప్రజలపై పన్నుల భారం తగ్గించాలి : చల్లా నర్సింహారెడ్డి



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న చల్లా నర్సింహారెడ్డి

సరూర్‌నగర్, డిసెంబర్ 31 ప్రభాతవార్త: మీర్‌పేట్ కార్పొరేషన్‌లో ప్రజలపై వేసిన పన్నుల భారం తగ్గించే వరకు కాంగ్రెస్ పోరాటం ఆగదని డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి స్పష్టం చేశారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు శనివారం ఆయన మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ 15,39,43 డివిజన్లలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులతో కలిసి వీకర్ సెక్షన్ కాలనీల్లో పాదయాత్రలు చేస్తూ పర్యటించి ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్‌లో పెరిగిన ఇంటి పన్నులు, మంచి నీటి బిల్లులు పేదలపై ఆర్థిక భారం మోపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు అధికారులు వెంటనే స్పందించిన పన్నులను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చల్లా కవితా బాల్‌రెడ్డి, సిద్దాల మౌనిక శ్రీశైలం, మాజీ ఎంపిటిసి నిమ్మల వెంకటేశ్‌గౌడ్, కర్మన్‌ఘాట్ టెంపుల్ మాజీ డైరెక్టర్ ఎరుకల వెంకటేశ్‌గౌడ్, గంగమ్మ, కీసర యాదిరెడ్డి, రవీందర్‌రెడ్డి, చల్లా ప్రభాకర్‌రెడ్డి, పుష్పమ్మ, నందిని, లావణ్య, నిర్మల, అనిత, లక్ష్మీబాయి, సునీత, రేణుక, విజయ, కవిత, జయమ్మ, శోభారాణి, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితురాలికి అండగా బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్



ఆర్థిక సహాయం అందజేస్తున్న బిఎల్ఆర్, సాయిజన్ శేఖర్

నాచారం, డిసెంబర్ 31 ప్రభాతవార్త : నాచారం డివిజన్‌కు చెందిన మహిళకు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు కళ్లు పోయాయి. బాధితురాలి భర్త కూడ అనారోగ్యంతో చనిపోయాడు. దీంతో విషయం తెలుసుకున్న బాధితురాలి నివాసానికి బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బండారి లక్ష్మారెడ్డి వెళ్లారు. బాధిత మహిళకు రూ. 20వేలు అందజేశారు. అదేవిధంగా ఆమె కూతురు చదువుకోసం సహకారం అందిస్తానని హామినిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సాయిజన్ శేఖర్, వేదాంత్ జాక్సన్ మేకల ముత్యంరెడ్డి, ఇర్షాద్ ఖాన్, అంజి, అశోక్, నర్సింగ్‌రావు, హరిప్రసాద్, కట్టబుచ్చన్న, చంద్రశేఖర్ రవీందర్ రెడ్డి, విఠల్ యాదవ్, సుగుణాకర్, భాను తదితరులు పాల్గొన్నారు.

### కరవు భత్యం విడుదల చేయాలి : లక్ష్మయ్య

వనస్థలిపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త : సంక్రాంతి పర్వదినానికి వాయిదా పడిన నాలుగు విడతల కరవు భత్యం విడుదలచేయాలని తెలంగాణ ప్రభుత్వ పెన్షన్‌దారుల జెఏసి ఛైర్మన్ కె.లక్ష్మయ్య ప్రభుత్వాన్ని కోరారు. వనస్థలిపురం జెఏసి కార్యాలయంలో నిర్వహించిన కోర్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలోనైనా పెన్షనర్ల కరవు భత్యాన్ని విడుదల చేయాలని కోరారు. పెరుగుతున్న జీవన వ్యయానికి ఉపశమనంగా ఉంటుందని లక్షలాది కుటుంబాలు ఎదురు చూస్తున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు సిఎం కెసిఆర్ లేఖ వ్రాయాలని కమిటీతో తీర్మానించారు. ఈ సమావేశంలో శుభాకర్‌రావు, కృష్ణప్రసాద్, జ్ఞానేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## బైరి నరేష్‌పై పిడి యాక్టు నమోదు చేయాలి : అయ్యప్ప సేవా సమితి

సరూర్‌నగర్, డిసెంబర్ 30 ప్రభాతవార్త: హిందూ దేవతలను కించపరిచి కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసిన నాసికుడు బైరి నరేష్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బాలాపూర్ అయ్యప్ప సేవా సమితి గురుస్వాములు కోరారు. ఈ మేరకు శనివారం బాలాపూర్ నుండి మల్లాపూర్‌లోని బాలాపూర్ పిఎస్ వరకు గురుస్వాములు భారీ నిరసన ర్యాలీ నిర్వహించి ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌కు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ బైరి నరేష్‌పై పిడి యాక్టును కూడా నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో గురుస్వాములు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కొలన్ కృష్ణారెడ్డి, గుండోజు వెంకటాచారి, జూకంటి సురేష్‌గౌడ్, హరికృష్ణ, సీతారాంరెడ్డి, గురవని శ్రీకాంత్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం : అరవింద్

ఎల్.బి.నగర్, డిసెంబర్ 31ప్రభాతవార్త : ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మూరుకుంట్ల అరవింద్ శర్మ, ఆర్కేపురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ టెలిఫోన్‌కాలనీకి చెందిన అనిరుధ్ గత కొంత కాలంగా మెదడు సంబంధిత సమస్యతో బాధపడుతూ గత నెలలో ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నాడు. ఆర్థిక సమస్యతో బాధపడుతున్న అనిరుధ్ విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డిని సంప్రదించారు. అందుకు స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును బాధితుడి తండ్రి సాయిప్రసాద్‌కు మురుకుంట్ల అరవింద్, పెండ్యాల నగేష్‌లు అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాజీద్, వెంకటేష్‌గౌడ్, మురళీదార్‌రెడ్డి, ఊర్మిళ, తోట మహేష్ పాల్గొన్నారు.

### నరేష్‌పై సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు

సైదాబాద్, డిసెంబరు 31 ప్రభాతవార్త: హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌ను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సైదాబాద్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు పగిళ్ల శ్రీనివాస్‌రెడ్డి శనివారం సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రశాంతంగాఉన్న తెలంగాణాలో మత విద్వేషాలను రెచ్చగొట్టడానికి కొన్ని పార్టీల నాయకులు కుట్రలు చేస్తున్నారని, దానిలో భాగంగానే బైరి నరేష్ హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధర్మరాజు, విక్రమ్‌తో పాటు పలువురు అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహం తొలగింపుపై గ్రామ పెద్దల నిరసన..!

### తిరిగి ఏర్పాటుకు హామీ : అధికారులతో వాగ్వాదం



ఉప్పల్‌లో గాంధీ విగ్రహం తొలగింపుపై జరిగిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి, గ్రామ పెద్దలు, ఇతర నాయకులు

ఉప్పల్, డిసెంబరు 31 ప్రభాతవార్త : ఉప్పల్ ప్రధాన రహదారిలో రోడ్డు విస్తరణలో భాగంగా దశాబ్దాలుగా ఉన్న గాంధీ విగ్రహాన్ని అధికారులు ఏకపక్షంగా తొలగించడంపై పలువురు గ్రామ పెద్దలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఉప్పల్ భారత యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం ఉదయం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ మేకల శివారెడ్డి, మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి, దుబ్బ నరసింహారెడ్డి, మేకల హనుమంతరెడ్డి, సల్ల రాజిరెడ్డి, బజారు బద్రీనారాయణగౌడ్, క్లబ్ అధ్యక్షుడు బజారు అర్జున్‌గౌడ్, సీనియర్ నేతలు కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ విగ్రహాన్ని అధికారులు ఏకపక్షంగా తొలగించారని, తమకు కనీస సమాచారం ఇవ్వలేదని దుయ్యబట్టారు. అధికారులను పిలిపించాలని పట్టుబట్టడంతో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి వెంటనే డిసి అరుణకుమారి, మున్సిపల్ ఇంజనీర్ నాగేందర్, టిపిఎస్ మౌనిక ఇతర అధికారులను పిలిపించి విషయాన్ని తెలుసుకున్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గాంధీ విగ్రహాన్ని తొలగించామని, తిరిగి భారీ ఎత్తున ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో త్వరలోనే మరో ప్రాంతంలో కొత్త గాంధీ విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని, త్వరలోనే విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్పస్వామి మహాపడిపూజా

ఎల్.బి.నగర్, డిసెంబర్ 31 ప్రభాతవార్త : కొత్తపేటలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో శనివారం అయ్యప్పస్వామి మహాపడిపూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మొగుళ్ళపల్లి యువసేన ఉపేందర్ గురుస్వామి అధ్వర్యంలో జరిగిన అయ్యప్పస్వామి మహాపడిపూజ శ్రీదర్‌స్వామీ పర్యవేక్షనలో అర్చన, అభిషేక పడిపూజ జరిగింది. బేగంబజార్ గణపతిలాల్ 118కిలోల డ్రై ఫ్రుట్స్‌తో అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్, సినీ ప్రముకులు టార్జాన్, బీజేపీ జాతీయ నాయకులు శేకర్‌జీ, కార్పొరేటర్లు పవన్‌కుమార్, రంగ నర్సింహగుప్త, వంగ మధుసూదన్‌రెడ్డి హాజరుకాగా వారిని స్వామీజీ సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ పణిశర్మ, స్మార్ట్ నవీన్, కిరణ్‌రాజ్, పలువురు అయ్యప్పస్వామి భక్తులు హాజరయ్యారు.

## కొత్తపేట రహదారిపై హిందూ వ్యతిరేకుల దిష్టిబొమ్మ దగ్ధం

ఎల్.బి.నగర్, డిసెంబర్ 31 ప్రభాతవార్త : భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి మహేశ్వరం అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ బెంగరబోయిన సురేష్, సరూర్‌నగర్ కన్వీనర్ నావత్ శైలేష్ అధ్వర్యంలో హిందూవ్యతిరేకుల దిష్టిబొమ్మను కొత్తపేట చౌరస్తా జాతీయ రహదారిపై దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విహెచ్‌పి రాష్ట్ర సెక్రటరీ రావినూతల శశిధర్, బీజేపీ రంగరెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు ఆరుట్ల సురేష్ కుమార్ పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు ఫణిస్వామి, పండు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రంజిత్‌కుమార్, పాశం ప్రవీణ్, శ్రీకాంత్, కృష్ణ, కిసాన్ మోర్చా రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి రామరావు, బీజేవైఎం నాయకులు బద్రి, వెంకట్, చంటి, వేణు, శివ, గణేష్, గిరి పాల్గొన్నారు.

### వనస్థలిపురం సిఐని సత్కరించిన లచ్చిరెడ్డి



సిఐ సత్యనారాయణను సత్కరిస్తున్న లచ్చిరెడ్డి తదితరులు

వనస్థలిపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త : వివిధ అంశాలలో ఉత్తమ పోలీస్ స్టేషన్లలో వనస్థలిపురం పోలీస్ స్టేషన్ 17వ స్థానంలో నిలిచినందున, ఉత్తమ ప్రతిభ కనబర్చిన వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ కోల సత్యనారాయణను బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అర్బన్ కార్యవర్గ సభ్యులు నర్సింహ్మారెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి ముడపు సందీప్‌రెడ్డి, మెట్టుపల్లి సంతోష్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, పెరుమాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పల్లెకు పాట... పార్లమెంట్‌కు బాటతో ముందుకు.... ప్రజా యుద్ధ నౌక గద్దర్



సమావేశంలో మాట్లాడుతున్న గద్దర్, చిత్రంలో రాధాకృష్ణ

నాచారం, డిసెంబర్ 31 ప్రభాతవార్త: బహుజనుల రాజ్యాధికారం సాధించాలంటే పల్లె పల్లెకు పాట పార్లమెంట్‌కు బాట అనే నినాదంతో ముందుకు సాగాలని ప్రజా యుద్ధనౌక గద్దర్ పిలుపు నిచ్చారు. నాచారంలోని బహుజన సాహిత్య అకాడమీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి గద్దర్ పాల్గొని మాట్లాడుతూ ప్రజల్లో ఓటు చైతన్యం తీసుకువచ్చి రాజ్యాధికారం సాధించేందుకు ఒక కార్యక్రమాన్ని రూపొందించాలన్నారు. గ్రేటర్‌లో 32 అసెంబ్లీ స్థానాల మీద దృష్టి పెట్టాలన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీని ఆదర్శంగా తీసుకొని 10 అసెంబ్లీ స్థానాలు గెలువాలని సూచించారు. తాను రూపొందించిన కార్యాచరణకు బహుజన సాహిత్య అకాడమి కలిసి రావాలని పిలుపు నిచ్చారు. బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు యం,యం గౌతమ్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో గాయకుడు చిలుక భాస్కర్, జాతీత అధ్యక్షులు నల్లరాధాక్రిష్ణ, క్రిస్టియన్ జేఏసీ ఛైర్మన్ జిలుకలర రవికుమార్, డా. విజయలలిత, హెచ్.విష్ణు, నీరుడు క్రిష్ణ, జి.రమేష్ ముదిరాజ్, యుగందర్, దేవుల పల్లి సోమయ్య, మల్లేష్ ముదిరాజ్ తధితరులు పాల్గొన్నారు.